### కాంభోజి రాగము 28 - వ మేళకర్త జన్యము ఆదితాళము

ప. దేవీ నీదు పదసారసములే
దిక్కు వేరేగతి యెవరమ్మ నా ॥దే

అ. శ్రీవెలయు మధుర నెలకొన్న
చిద్రూపిణి శ్రీమీనాక్షమ్మ ॥దే

చ. అనాథరక్షకి యనేటి బిరుదు నీ
కనాది గాదా లో
కనాయకి ధరలో కృపానిధి నీ
కన్న యెవరమ్మ మాయమ్మ యి
కన్నాకు భవలతాలవిత్రి నాపై
కటాక్షింప వే వేగమె
చిన్నవెతలు నీవు దీర్చి నన్నుర
క్షించుట కిది మంచిసమయమ్మ ॥దే